

రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా. 6:24 (సోమవారం)

సెహరీ

ఉ. 4:50 (మంగళవారం)

తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్ ఆధ్వర్యంలో

## ఇఫ్తార్ విందు

హాజరైన మంత్రి కొల్లు రవీంద్ర



వివరాలు 8 లో

18వ వసంతంలోకి... నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ - కృష్ణా


సోమవారం 24 మార్చి 2025 పేజీలు 8

### తూనికల్లో తేడాలు...

# కొలతల్లో కొరతలు

- ఎలక్ట్రానిక్ కాంటాలతో మోసం, దోపిడి
- తనిఖీలు మరచిన శాఖాధికారులు
- భంగమైన వినియోగదారుల హక్కులు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఆహార పదార్థాలు, కూరగాయలు, ఇతర సరుకులు కొనుగోలు చేసినప్పుడు కొసరు అడిగితే వ్యాపారులు కాస్తంత ఎక్కువ తూకం ఇచ్చేవారు. ప్రస్తుతం తక్కెడలు పోయి వాటి స్థానంలో డిజిటల్ కాంటాలు రావడంతో పక్కాగా తూకం చూపిస్తూ ప్రతిదీ బంగారంలా భావిస్తున్నారు. రాళ్ల కాంటాలతో హెచ్చు తగ్గులు ఉంటాయని ప్రతి ఒక్కరికీ తెలిసిన సత్యమైనా ఎలక్ట్రానిక్

వివరాలు 2లో



## అందరం కలిస్తేనే

### 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సాధ్యం



- చీపురు చేత పట్టుకొని కార్మికులతో కలిసి రోడ్లు ఊడుస్తూ పరిసరాలను శుభ్రం చేసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- 'కాఫీ విత్ స్వర్ణ సారధులు' పేరుతో పారిశుద్ధ్య కార్మికులతో సరదాగా మాట్లాడుతూ అల్పాహారం సేవించిన ఎమ్మెల్యే

**గుడ్లవల్లేరు మార్చి 23 మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో కూటమినేతలు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ముందుగా 'కాఫీ విత్ స్వర్ణ సారధులు' పేరుతో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి అల్పాహారం సేవించిన ఎమ్మెల్యే రాము వారితో ముఖాముఖిగా పలు అంశాలపై మాట్లాడుతూ సరదాగా గడిపారు. అనంతరం చీపురు పట్టుకొని స్వయంగా రోడ్లు ఊడ్చిన ఎమ్మెల్యే, పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఎమ్మెల్యే రాముతో పాటు కూటమి నాయకులు, అధికారులు,

మిగతా 2లో

### ప్రజలందరికీ అందుబాటులోకి

# అత్యాధునిక వైద్య సేవలు



- ప్రశాంత్ హాస్పిటల్ రెజ్యూమ్..
- ప్రోస్టేట్ చికిత్సల్లో గేమ్ చేంజర్
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- రాష్ట్రంలో తొలిసారిగా ప్రశాంత్ హాస్పిటల్లో విప్లవాత్మక 'రెజ్యూమ్' చికిత్స ఆవిష్కరణ
- ప్రోస్టేట్ సమస్యలకు 'రెజ్యూమ్'తో మెరుగైన ఫలితాలు
- ప్రోస్టేట్ సమస్యలకు సంబంధించిన అన్ని వ్యాధులకు దేశంలోని మొట్టమొదటి సమగ్ర చికిత్సా విభాగం
- ప్రశాంత్ హాస్పిటల్ చైర్మన్, ప్రఖ్యాత యూరాలజిస్ట్ డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్

వివరాలు 2లో...

# ప్రజలందరికీ అందుబాటులోకి అత్యాధునిక వైద్య సేవలు

**ప్రశాంత్ హాస్పిటల్ రెజ్యూమ్.. ప్రోస్టేట్ చికిత్సల్లో గేమ్ చేంజర్**

**రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**రాష్ట్రంలో తొలిసారిగా ప్రశాంత్ హాస్పిటల్లో విప్లవాత్మక 'రెజ్యూమ్' చికిత్స ఆవిష్కరణ**

**ప్రోస్టేట్ సమస్యలకు 'రెజ్యూమ్'తో మెరుగైన ఫలితాలు**

**ప్రోస్టేట్ సమస్యలకు సంబంధించిన అన్ని వ్యాధులకు దేశంలోని మొట్టమొదటి సమగ్ర చికిత్సా విభాగం**

**ప్రశాంత్ హాస్పిటల్ ఛైర్మన్, ప్రఖ్యాత యూరాలజిస్ట్ డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్**

**రెజ్యూమ్ ఆవిష్కరణకు హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, కామినేని శ్రీనివాస్, బోడే ప్రసాద్**



**విజయవాడ బ్యూరో, మార్చి 23, మేజర్ న్యూస్ :** అత్యాధునిక వైద్య సేవలను ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. నగరంలోని ప్రశాంత్ హాస్పిటల్లో, ప్రోస్టేట్ సమస్యలకు అందుబాటులోకి వచ్చిన విప్లవాత్మక చికిత్సా విధానం 'రెజ్యూమ్'ను రాష్ట్ర ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్ రావు, కామినేని శ్రీనివాస్, బోడే ప్రసాద్ లతో కలసి ఆదివారం ఆయన ఆవిష్కరించారు. రాష్ట్రంలో ప్రప్రథమంగా అందుబాటులోకి వచ్చిన ఈ ఆధునిక చికిత్సతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడం సాధ్యమవుతుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవను మరింత విస్తరించి పేద ప్రజలకు సైతం అత్యున్నత స్థాయి కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు కార్పొరేట్ ఆసుపత్రుల వారు సహకరించాలని కోరారు. ప్రశాంత్ హాస్పిటల్ ఆవిష్కరించిన 'రెజ్యూమ్' ప్రోస్టేట్ సంబంధిత వ్యాధుల చికిత్సలో గేమ్ చేంజర్‌గా నిలుస్తుందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం, ప్రశాంత్ హాస్పిటల్ ఛైర్మన్, ప్రఖ్యాత యూరాలజిస్ట్ డాక్టర్ కె. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రోస్టేట్ సమస్యలకు సంబంధించిన అన్ని వ్యాధులకు దేశంలోని మొట్టమొదటి సమగ్ర చికిత్సా విభాగంగా ప్రశాంత్ హాస్పిటల్ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రోస్టేట్ సంబంధిత సమస్యలన్నింటికీ పరిష్కారంగా విప్లవాత్మకమైన రెజ్యూమ్ వాటర్ థెరపీని అందుబాటులోకి అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఈ చికిత్స యుఎస్ఎఫ్డీఏ ఆమోదితమైన, అత్యంత సరళతరమైన అత్యాధునిక చికిత్స అని తెలిపారు. ఈ రెజ్యూమ్ థెరపీ బీహెచ్పీ చికిత్సల్లో అతి పెద్ద మార్పు తీసుకువస్తుందని చెప్పారు. రెజ్యూమ్ వాటర్ థెరపీలో, పెద్ద శస్త్రచికిత్స అవసరం లేదని, జనరల్ అనస్థీషియా కూడా అవసరం ఉండదని అన్నారు. అతి తక్కువ సమయంలో కోలుకునే అవకాశం ఉంటుందని, సెక్సువల్ ఫంక్షన్‌కి ఎటువంటి హాని ఉండదని చెప్పారు. దీర్ఘకాలిక మందులు వాడాల్సిన అవసరం తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ థెరపీ ద్వారా నీటి ఆవిరిని ఉపయోగించి ప్రోస్టేట్ గడ్డలను తగ్గించడం ద్వారా, మూత్ర సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఈ థెరపీ ద్వారా ఇది రోగులకు సురక్షితంగా, వేగంగా, జీవిత నాణ్యతను కాపాడుతూ చికిత్స అందించవచ్చని డాక్టర్ ప్రశాంత్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ కె. ధీరజ్, హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరో ఆంకాలజిస్ట్ డాక్టర్ కె. ప్రీతమ్, యూరో గైనకాలజిస్ట్ అండ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ పి. హరిత, హైరిస్క్ ప్రెగ్నెన్సీ అండ్ ఫీటల్ మెడిసిన్ ఎక్స్పర్ట్ డాక్టర్ శ్వేత సీవోవో బి. రమేష్, నగరంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## అందరం కలిస్తేనే 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)



గ్రామస్తులు ఉత్సాహంగా పరిసరాలను శుభ్రం చేయడంలో భాగస్వామ్య మై స్వచ్ఛ గుడ్లవల్లేరుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ఇంటింటికి వెళుతూ తడి చెత్త - పొడి చెత్త నిల్వల డస్ట్ బిన్ లను ప్రజలకు అందచేసిన ఎమ్మెల్యే రాము పరిసరాల పరిశుభ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ముద్రించిన కరపత్రాలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా జూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ శుభ్రత మీద ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పారిశు ధ్యం, స్వచ్ఛత, అవినీతి నిర్మూలనలో అధికారులు, ప్రజలు భాగస్వామ్యంగా ఉండాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు ఒక ఉద్యమంలా ముందుకు తీసుకుపోతున్నారని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను స్వచ్ఛ సుందర గ్రామాలుగా తీర్చిదిద్దేందు కు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని ప్రభుత్వ కృషిలో ప్రజల కూడా భాగస్వామ్యులై తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సారధి, తహశీల్దార్ లోకరాజు, గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, మండల టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు, పొట్లూరి రవి, చాపరాల బాలాజీ, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని సుబ్బారావు, జంగం మోహన రావు, చాపరాల రాజా, వల్లభనేని రంగబాబు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, మురాల నరేష్, కొప్పురావూరి రవీంద్ర, నాగూర్, సూరపనేని పరందామయ్య, కొడాలి రామరాజు, ఈడే మోహన్, లింగం చిట్టిబాబు, పళ్లెం నరసింహా రావు, కొప్పినేని పిచ్చేశ్వరరావు, కాగిత నరేంద్ర, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, అడుసుమిల్లి శివ రాజేష్, ఆంజనేయులు, పాగోలు అనిల్ కుమార్, షేక్ జానీ, పంచాయతీ సెక్రటరీ నరసింహారావు, విఆర్వో ఎస్. ప్రకాష్, పంచాయతీ రాజ్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, మండల పరిధిలోని కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్, స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజాబులిటీ సమావేశాలు

**పలు అంశాలపై సమీక్షించనున్న మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి**



**విజయవాడ, మార్చి 23, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, వయోవృద్ధుల, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన రేపు (24.03.2025)న వెలగపూడి సచివాలయంలో ఉ.11 గం.లకు సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ 2 వ సమావేశం, మ.12.గం.లకు స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజాబులిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. సీనియర్ సిటిజన్స్ స్టేట్ కౌన్సిల్ 2 వ సమావేశంలో వయో వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, వృద్ధాశ్రమాల ఏర్పాటు, సామాజిక భద్రత పింఛన్లు, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా డిజిటల్ కార్డుల పంపిణీ అంశాలపై సమీక్షిస్తారు. స్టేట్ అడ్వైజరీ బోర్డ్ ఆన్ డిజాబులిటీ సమావేశంలో విభిన్న ప్రతిభావంతులకు వైకల్యం ధృవపత్రాల జారీ, ప్రధాన మంత్రి దివ్విషా కేంద్ర (పిఎమ్‌డికెలు) స్థాపన, ఉపకరణాల సరఫరా. వివిధ అభివృద్ధి పథకాలు/కార్యక్రమాలలో 5% రిజర్వేషన్ల అమలు, వసతి గృహాలు, కళాశాలల్లో విద్య నభ్యసిస్తున్న విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు డిబిటి మోడ్‌లో పెన్షన్ల పంపిణీ తదితర అంశాలపై మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి సమీక్షిస్తారు

## తూనికల్లో తేడాలు - కొలతల్లో కొరతలు

(మొదటిపేజీ తరువాయి)

కాంటాల్లో కూడా వినియోగదా రులను ఎక్కువ మోసం చేయవచ్చని కొందరు వ్యాపారులు నిరూపిస్తున్నారు.

**కిలోకు 100 నుండి 150 గ్రాముల తరుగు**

సాధారణంగా ఘన పదార్థాలను కిలోలు, గ్రాముల్లో, ద్రవ పదార్థాలను లీటర్లలో కొలుస్తారు. ఘన పదార్థాల కొనుగోలుకు వెళ్తే ఎలక్ట్రానిక్ కాంటాలను ద్రవ పదార్థాల మోడ్‌లో ఉంచి తూకం వేస్తూ కొనుగోలు దారులను మోసం చేస్తున్నారు. దీంతో వినియోదదారుడు కిలోకు 100 నుంచి 150 గ్రాములు నష్టపోతున్నారు. వ్యాపారులు ఇష్టం వచ్చినట్లు తూకాలు వేసి వినియోగదా రులను దోచుకుంటున్నారు. తూకంలో తేడా ఉందని వినియోగదారులకు అనుమానం వచ్చినా ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది.




**ఎలక్ట్రానిక్ కాంటాలతో మోసం, దోపిడి**

కొన్ని దుకాణాల్లో సీల్ లేకుండానే ఎలక్ట్రానిక్ కాంటాను వినియోగిస్తున్నారు. మరి కొన్ని చోట్ల అరిగిపోయిన రాళ్లు, మొద్దు కాంటాలు వినియోగిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ మోసాలు చిల్లర దుకాణాల్లో కొద్ది మేర మాత్రమే వ్యత్యాసం వస్తుండగా చికెన్ దుకాణాల్లో, కూరగాయల మార్కెట్లలో మాత్రం బారీ తేడాలు ఉంటున్నాయి. అలాగే ఒక వస్తువు ఉత్పత్తి కాగానే దాని నాణ్యత, బరువు, ధరను ఖచ్చితంగా ముద్రించాలి. సగానికిపైగా మార్కె ట్లో విక్రయానికి సిద్ధంగా ఉన్న వస్తువులపై ఎలాంటి బరువు, ధర, నాణ్యత వివరాలు లేకుండా మార్కెట్లో చెలామణి అవుతున్నాయి.

**తనిఖీలు మరచిన తూనికలు, కొలతల శాఖ**

ఏటా వ్యాపారులు వాడుతున్న కాంటా తూకం, రాళ్లను తనిఖీ చేసి, అధికారులు ముద్రలు వేయాల్సి ఉంటుంది. అలాగే తూనికలు, కొలతలు, జరుగుతున్న మోసాలపై ఎప్పటికప్పుడు వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆశాఖాధికారులుపై ఉంటుంది. కానీ దుకాణాలు, మార్కెట్లలో మోసాలు ఎక్కువగా జరుగుతున్నా, తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీలు చేసి వ్యాపారులపై చర్యలు తీసుకున్న దాఖలాలే లేవు. చిల్లర దుకాణాలు, చికెన్ షాపులు, కూరగాయల మార్కెట్లపై తూనికల, కొలతల శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని, మామూళ్ళ మత్తులో వ్యాపారుల చేతివాటంకు ఊతమిస్తున్నారన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి.


**అధికారులూ చర్యలు చేపట్టాలి**

వినియోగదారులను తీవ్ర నష్టానికి గురిచేస్తున్న తూనికలు, కొలతల మోసాలపై ఉన్నతాధికారులు స్పందించి, పలు దుకాణాలు, మార్కెట్లపై తనిఖీలు జరిపి, మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని, భారీ జరిమానాలు విధించాలని వినియోగదారులు కోరుతున్నారు. ప్రతి మూడు నెలలకోసారి జరిగే మండల సర్వసభ్య సమావేశాలకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతోపాటు తూనికల, కొలతల శాఖ అధికారులు కూడా హాజరై ప్రగతిని వివరించేలా, మండల అధికారులు పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు.

**వినియోగదారులు చైతన్యం చెందా..**

వినియోగదారుల్లో ప్రశ్నించేతత్వం పెరగాలి. అప్పుడే వ్యాపారుల్లో మోసపూరిత దోరణులు మారతాయి. వస్తువు కొనుగోలు చేసే సమయంలో తూకాలను నిశ్చితంగా గమనించాలి. మోసాలకు పాల్పడతున్నట్లు అనుమానం వస్తే వెంటనే తూనికల, కొలతల శాఖ కంట్రోల్‌కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి. ప్రజలు కూడా ఏదైనా వస్తువు కొనే ముందు వస్తువు నాణ్యత, ధర, బరువులు ముద్రించి ఉన్నాయా, లేవా అని పరిశీలించి కొనుగోలుచేయాలి. వ్యాపారస్తులు కొలతలు సరిగా చేస్తున్నారా లేదా గమనించడం అలవాటు చేసుకోవాలి. వినియోగదారుల చట్టం అనేక రక్షణలు, హక్కులు కల్పించిందని, హక్కుల రక్షణకు, నష్ట నివారణకు వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి న్యాయం పొందవచ్చనే అవగాహన ప్రతి వినియోగదారుడికి అత్యవసరం.

# పేదలను అన్ని రకాలుగా ఆదుకోవడమే కూటమి ధ్యేయం



## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

జగ్గయ్యపేట, మార్చి 23, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో వైద్యం చేయించుకున్న బిల్లులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ దృష్టికి తీసుకొని రాగా, వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకుని వెళ్లి వెంటనే 175 మంది లబ్ధిదారులకు ఒక కోటి మూడు లక్షల రూపాయల సి ఎం ఆర్ ఆఫ్ నిధులు మంజూరు చేశారు. మండలంలో 47 మంది లబ్ధిదారులకు 19 లక్షల, రూ. 87,600ు చెక్కులు మండలంలోని వివిధ గ్రామాలలో లబ్ధిదారుని ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్న పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సీ.ఎం.ఆర్.ఎఫ్ పథకం కొండంత అండ అని, నిరుపేద ప్రజలు కూడా కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకొని ఆ బిల్లులను ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి పెట్టుకుంటే నెల రోజుల్లోనే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ డబ్బులను తిరిగి చెక్కుల రూపంలో ఇవ్వడం జరుగుతుందని, పేదలను అన్ని రకాలుగా ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ) అన్నారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, వివిధ హోదాలలో ఉన్న ఆయా గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదల మధ్య పుట్టిన రోజు జరుపుకోవడం అభినందనీయం

**గుడివాడ, మేజర్ న్యూస్:** చిన్నారి లిషిత పుట్టిన రోజును పురస్కరించుకొని ఆశ్రమంలో అన్నదానం చేసిన కుటుంబ సభ్యులకు బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్కే) అభినందనలు తెలిపారు. పట్టణానికి చెందిన కుంభం లిషిత జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు మందపాడులోని నిరాశ్రయుల ఆశ్రమంలోని వృద్ధుల మధ్య ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి పట్టణాధ్యక్షుడు ఆర్కే మాట్లాడుతూ అన్నదానం పరబ్రహ్మ స్వరూపం అనే నినాదంతో చిన్నారి లిషిత జన్మదిన సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, పేదవారికి మధ్య జరుపుకుని ఆహారం అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో లంకా రాంబాబు, గాదె చరణ్, కుంభం రామ్మోహన్రావు, కుంభం అయ్యప్ప, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో హోమియో వైద్యశిబిరం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత హోమియో వైద్యశిబిరం జరిగింది. డాక్టర్ మణికంఠ రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులు క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా అందచేశారు. వాసవీక్లబ్ అధ్యక్షురాలు మాజేటి అమరవాణి, గోళ్ల ద్రోణపూర్ణచంద్రరావు, దింటకుర్తి జ్యోతి, అన్నం సత్యవాణి, జూపూడి కిరణ్, ఉరిమి సువర్చల తదితరులు పాల్గొని శిబిరాన్ని పర్యవేక్షించారు.

## జర్నలిస్ట్ సోదరులకు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్ట్, విశాలాంధ్ర స్టాఫ్ రిపోర్టర్ వి నాగేశ్వరరావుని, రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న పవర్ న్యూస్ రిపోర్టర్ రఫీని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది.

## వనజాక్షి కుటుంబసభ్యులను పరామర్శించిన ఎంఎల్ఏ



**పామర్రు మార్చి 23 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం కొరిమెర్ల గ్రామంలో ఆదివారం జరిగిన కొడాలి పూర్ణచంద్రరావు పిన్ని వనజాక్షి పెద్దకర్మ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనజాక్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ సెల్ నిర్వహించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు మార్చి 23 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రజల నుండి అర్జీల సేకరణ కార్యక్రమం గ్రీవెన్స్ సెల్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. ప్రధానంగా ఇళ్ళ స్థలాలు, ఇళ్ళు, రోడ్లు, పించన్లకు సంబంధించి 163 అర్జీలను ఎమ్మెల్యేకు అందించారు. తమ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో త్వరలో పామర్రు లో ఇంటి స్థలాల సమస్య పరిష్కారం అవుతుందని ఆయన హామీ ఇచ్చారు. అలాగే వితంతు, వృద్ధాప్య పించన్లకు సంబంధించి త్వరలో చర్యలు చేపడతారని, సోమవారం అధికారులకు ప్రజలు అందించిన అర్జీలను అందించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సిసి రహదారుల నిర్మాణం చేపట్టామని త్వరలో మరికొన్ని రోడ్లు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా అర్జీదార్లకు వివరించారు.

## ఘనంగా స్వాతంత్ర సమరయోధుడు రాజ్గురు సుఖ్ దేవ్ వర్ధంతి



గుడివాడ, మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధులు భగత్సింగ్ రాజ్గురు సుఖ్ దేవ్ వర్ధంతిని గుడివాడలోని అంజనేయపేటలోని కామ్రేడ్ సుందరయ్య భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సీపీఎం నాయకులు ఆర్సీపీ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత సుఖ్ దేవ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో నవభారత్ ఖాది స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, సిఐటియు నాయకులు టి.లక్ష్మణరావు, లంకా సురేంద్ర, ఆర్. కొండ, లంకపల్లి లాజర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్యం అందించడంలో వాసవి క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం



**జగ్గయ్యపేట,మార్చి 23, మేజర్ న్యూస్ :** పట్టణంలో జె ఆర్ సి కళాశాల ఆవరణలో ఆదివారం శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో, పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ విజయవాడ వారి సహకారంతో, జేఆర్సి విద్యాసంస్థల వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజానికి వాసవి క్లబ్ లాంటి సంస్థలు ఎంతో అవసరమని ప్రజలు ఇటువంటి వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వర రావు,మరియు వాసవి క్లబ్ సభ్యులు, వైద్యులు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ చేయించుకోని రేషన్ కార్డుదారులు 10,115 మంది

### డీలర్ల వద్ద ఈ నెలాఖరులోపు ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలని రెవెన్యూ అధికారుల సూచన



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ మండలంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన రేషన్ కార్డు దారుల్లో 10,115 మందికి ఈకేవైసీ పెండింగ్ ఉన్నందున సంబంధిత డీలర్ ను సంప్రదించి వారి వద్ద ఈపోస్ మిషన్లో వేలు ముద్రను వేయాలని రెవెన్యూ అధికారులు సూచించారు. ఈ ప్రక్రియలో 5 ఏళ్లలోపు పిల్లలను మినహాయించి మిగిలిన వారందరూ ఈకేవైసీ ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తిచేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల కమీషనర్ ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడంతో ఈ విషయమై రెవెన్యూ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

# వైభవంగా పోలుకొండ పావనగిరి మాత మహోత్సవాలు

## మానవాళి సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము





**నందివాడ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోలుకొండ గ్రామంలో ఘనంగా జరుగుతున్న పావనగిరి మాత మహోత్సవాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం రాత్రి పాల్గొన్నారు. ముందుగా పావనిగిరి మాత మహోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు ఉత్సవ కమిటీ పెద్దలు, మండల టిడిపి నాయకులు,పోలుకొండ గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ మహోత్సవాల్లో పాల్గొన్న ప్రజలకు అభివాదాలు చేస్తూ.. పలువురితో ఆత్మీయంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే రాము ముందుకు సాగుతూ మరియమాత, క్రీస్తు దేవుని స్వరూపాలకు నమస్కరిస్తూ ప్రార్ధనలు చేసిన ఎమ్మెల్యే రాము, దైవ సేవకులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎంతో ఘనంగా జరుగుతున్న పావనగిరి మాత ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. మూడో ఏటా ఉత్సవాల్లో పాల్గొంటున్నానని ఈ మహోత్స వాల్లో పాల్గొన్న ప్రతి సందర్భంలో తనకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. మహోత్సవాల్లో పాల్గొన్న విశ్వాసులతోపాటు, ప్రజలందరిపై పావనగిరి మాత దీవెనలు ఉండాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు, సంఘ పెద్దలు ఎమ్మెల్యే రాము.. టిడిపి నాయకులకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ఉప్పల వెంకటేశ్వరరావు, అరికెపూడి రామశాస్త్రి, సర్పంచ్ ఝాన్సీ, తమ్మారెడ్డి శ్రీను, కుర్మా శ్రీను, చాట్రగడ్డ రవి, నందివాడ డి.సి. చైర్మన్ బొమ్మన బోయిన యేసుబాబు, రామాపురం మాజీ సర్పంచ్ ఏసుపాదం, పర్వతనేని చిన్నబాబు, మేడేపల్లి సర్వేశ్వరరావు, మదిరి యోహాను, మానేపల్లి ఏసు, ప్రసాద్ ఆర్.సి.యం ఫాదర్లు, ఉత్సవ కమిటీ పెద్దలు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.







## వైభవంగా శ్రీసంపటాలమ్మ అమ్మవారి గ్రామసంచారం ప్రారంభం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి గ్రామదేవత శ్రీసంపటాలమ్మ అమ్మవారి గ్రామసంచారం ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. ఆలయంలో తొలుత పూజారి చల్లపల్లి కోటేశ్వరరావు దంపతులు, అమ్మవారి పుట్టింటివారైన పత్తిపాటి వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ సంచారానికి అమ్మవారి ఘటం బిందెను ఆలయం నుంచీ బయటకు తీసుకురాగా, డప్పువాయిద్యాల హోరులో అమ్మవారి జయజయ ధ్వానాల నడుమ అమ్మవారు గ్రామసంచారానికి బయలుదేరారు. తొలుత పడమరవీధిలోని పుట్టింటివారు పత్తిపాటి వారింటికి వెళ్లి పసుపు కుంకుమలు స్వీకరించిన తర్వాత తిరిగి ఆలయానికి వచ్చి అక్కడి నుంచీ గ్రామంలో సంచరించారు. కోటేశ్వరరావు కుమారులు చల్లపల్లి నరేష్, పూర్ణలు అమ్మవారి ఘటం బిందెను శిరస్సున ఉంచుకుని గ్రామంలో సంచరించగా, భక్తులు అమ్మవారికి వారు పోసి పసుపు కుంకుమలు సమర్పించారు. చల్లపల్లి మునుసబ్ గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు విన్నకోట శంకర్, పత్తిపాటి రత్నం తదితరులు పాల్గొన్నారు.

### పక్కగ్రామంలోకి చెత్త తరలించడంపై

## స్పందించిన అధికారులు

### ప్రొద్దుటూరు గ్రామ కార్యదర్శికి నోటీసులు జారీ



**తోట్లవల్లూరు మార్చి 23 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలో కంకిపాడు మండలం ప్రొద్దుటూరు గ్రామంలోని చెత్తను తీసుకొచ్చి తగలబెడుతూ గ్రామ ప్రజలను ఇబ్బంది పెడుతున్న సంఘటనపై జిల్లా అధికారులు స్పందించారు. బొడ్డపాడు గ్రామ సర్పంచ్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మూడే శివశంకరరావు ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో ప్రొద్దుటూరు పంచాయతీ కార్యదర్శికి నోటీసులు జారీ అయ్యాయి. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తూ తమ పంచాయతీ పరిధిలోని చెత్తను సంపద తయారీ కేంద్రానికి కాకుండా పక్క పంచాయతీ పరిధిలోనికి పంపి అక్కడ తగలబెట్టడం పట్ల ప్రొద్దుటూరు పంచాయతీ కార్యదర్శికి కంకిపాడు మండల పంచాయతీల విస్తరణ అధికారి ఎ.కిరణ్మయి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ నోటీస్ అందిన 24 గంటల్లో దీనిపై సమాధానం ఇవ్వాలని ఆ నోటీసులో కిరణ్మయి పేర్కొన్నారు.

## నేడు గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాల 15వ వార్షికోత్సవం




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు ఎఎఎన్ఎమ్, వివిఆర్ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సారధ్యంలోని వల్లభనేని వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల 15 వ వార్షికోత్సవ వేడుకలు గుడ్లవల్లేరు శేషాద్రి రావు నాలెడ్జ్ విలేజ్‌లో మార్చి 24 వతేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణ రావు తెలిపారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మచిలీపట్నంలోని కృష్ణా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెషనల్ కె. రాంజీ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎఎన్ఎమ్, వివిఆర్ ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, యాజమాన్య కమిటీ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, వల్లూరుపల్లి సత్యనారాయణరావు, వల్లభనేని సుబ్బారావు, వల్లూరుపల్లి రామకృష్ణ, కొడాలి వెంకట కృష్ణారావు, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బుర్రా కరుణకుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. రాజశేఖర్, హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపాల్ సాతులూరి లీనా, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొంటారని ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు.

## వృద్ధులకు ఓఆర్ఎస్ డ్రింక్‌లు పంపిణీ




**గన్నవరం (ఉంగుటూరు), మార్చి 23, మేజర్ న్యూస్ :** మన సేవక్ ఫౌండేషన్ వారి ఆద్వర్యంలో మండలంలోని వెన్నూతల, తుట్టగుంట గ్రామాల లో గల 160 మంది 60 సంవత్సరాల పైబడిన వృద్ధులకు వేసవి తాపం నుండి ఉమశమనం పొందేందుకు ఒక్కరికి 12 డ్రింక్స్ చొప్పున పంపిణీ చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఆర్ధిక ఇబ్బందులు పడుతున్న అన్నదాతలను ఆదుకోవాలని, పేద కుటుంబాల పిల్లలు ఆర్థిక ఇబ్బందులు కారణంగా చదువు ఆపిన వారిని మన సేవక్ ఫౌండేషన్ తోడ్పాటు అందించడం ద్వారా చదివించాలని, వైద్యం చేయించుకో లేని వారికి ఫౌండేషన్ ద్వారా వైద్యం అందించాలనేది నూతనంగా స్థాపించబడిన మన సేవక్ ఫౌండేషన్ యెక్క ముఖ్యమైన ఉద్దేశం అని వివరించారు. ఈ కార్యక్రమం లో మామిళ్ళపల్లి నాగ సుబ్బారావు, చాగంటిపాటి రమేష్ బాబు, దండిబోయిన నాగలక్ష్మి, చాగంటిపాటి లక్ష్మి సుకన్య పాల్గొని నిర్వహించారు.

## జిల్లా వ్యాప్తంగా వయోజన విద్యా అభ్యాసకులకు ఎన్.ఐ.ఓ.ఎస్. పరీక్ష నిర్వహణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (యన్ఐఓయస్) పెద్దలలో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా నైపుణ్యాలను అంచనా వేయడానికి, యుయల్ యల్ఏయస్ (అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమంలో భాగంగా ఫంక్షనల్ లిటరసీ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్ (యఫ్ యల్ యన్ ఎటి)ను నిర్వహిస్తుంది. ఉల్లాస్ 2024-25 సం.లో కృష్ణాజిల్లా వ్యాప్తంగా 25 మండలాలలో 660 కేంద్రాలలో 8,750 మంది15 ఏళ్ళు పై బడిన పొదుపు సంఘాలలోని మహిళలకు, పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు, అంగన్వాడీ ఆయాలు, నైట్ వాచ్మెన్లకు 2వ ఎన్.ఐ.ఓ.ఎస్. ద్వారా పరీక్ష నిర్వహించడమైనది. పరీక్ష కేంద్రాలలో అంగన్వాడి టీచర్లను ఇన్విజిలేటర్ గా నియమించడమైనది. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన వయోజన విద్యా అభ్యాసకులు ఉత్సాహముగా పాల్గొన్నారు'. మొత్తం 97% మంది అనగా 8449 మంది హాజరయినారు. ఏం.డి. హాజీ బేగ్, ఉపసంచాలకులు, వయోజన విద్యా వారు అవనిగడ్డ, మోపిదేవి, చల్లపల్లి,, గూడూరు పరీక్ష కేంద్రాలను ఆయా మండలాల ఏపియంలతో కలిసి సందర్శించారు. జిల్లాకు ప్రత్యేక పరిశీలకులగా వచ్చిన పి. శేషు కుమార్, సహాయ సంచాలకులు, బంటుమిల్లి మండములో పర్యటించారు. మండల స్థాయిలో యస్ఈఆర్ పిఏపియంలను, యంఈఓలను పరిశిలకులగా వ్యవహరించినారు.ఇదీ పరీక్ష తీరు..పరీక్షను మూడంచెల్లో 150 మార్కులకు నిర్వహిస్తారు చదివే పరిజ్ఞానం పరిశీలనకు 50, రాయడం "50, అంకెలు లెక్కలు గుర్తింపునకు 50 చొప్పున మార్కులు కేటాయించారు. ఉత్తీర్ణతకు 33 శాతం మార్కులు రావాలి. జాతీయ సార్వత్రిక పార శాల నుంచి ధ్రువపత్రాలను అంద జేస్తారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈ నెల 24వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

## పుట్టినరోజు అయిన నగర పరిశుభ్రత ధ్యేయం



**నందిగామ, మార్చి 23, మేజర్ న్యూస్ :** నగర మున్సిపల్ కమి షనర్ రమణ బాబు ఆదివారం సెలవు అ యినప్పటికీ, పుట్టిన రోజు కూడా అయినా సరే ఆదివారం ఉదయం పాత బస్టాండ్లో చెత్త పెరుక పై డ్రైనేజీ ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని తెలుసుకొని ఆయనే దగ్గరుండి పారిశుద్ధ్య పనులను పై చర్యలు చేపట్టారు. ఆయన పనితీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.నగర పరిశుభ్రత ధ్యేయంగా ప్రజలకు పరిశుద్ధ కార్మికులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ ఈవీ రమణబాబు మాట్లాడుతూ విచ్చలవిడిగా చెత్తా చెదారాలు ఎక్కడబడితే అక్కడ వేయకుండా కాలువల్లో చెత్తలు పేరుకుపోకుండా ప్రజల్లో అవగాహన ఉండాలన్నారు.వీధుల్లో పరిశుభ్రత వాతావరణం నెలకొనే విధంగా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ సిబ్బందికి పారిశుద్ధ్య కార్మికులకు ఉంటుందని తెలిపారు.ప్రజలు కూడా పారిశుద్ధ్య విషయమై ప్రత్యేక శ్రద్ధతో మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉద్దేశంతో సహకరించాలని కోరారు.ప్రజలలో సంపూర్ణ పారిశుధ్యం పట్ల మరింత అవగాహన పెంచాలని తెలిపారు.

## సబ్ జైలుని సందర్శించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ అరుణ సారిక




**నందిగామ, మార్చి 23, మేజర్ న్యూస్:** పట్టణంలో సబ్ జైలు విధుల్లో భాగంగా తనిఖీ నిమిత్తం, ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రిన్సిపుల్ డిస్టిక్ జడ్జ్, కృష్ణా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ అరుణ సారిక, కృష్ణాజిల్లా సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.వి కృష్ణయ్య, సబ్ జైల్ ను సందర్శించినారు. అనంతరం సబ్ జైల్లో ఉన్న ఖైదీల అందరిని పేరుపేరునా మాట్లాడారు వారు ఏ కేసుల్లోవచ్చారు, ఎప్పటి నుంచి ఉంటున్నారు అనేకమైన విషయాలను తెలుసుకున్నారు. జైలు నుండి విడుదల అయినా తర్వాత అందరూ సత్ప్రవర్తంతో మెలగాలని సమాజం కోసం పాటుపడాలని మీకోసం తల్లిదండ్రులు, మీకంటూ కుటుంబం ఉందని దృష్టిలో పెట్టుకొని మెలగాలని కోరారు. న్యాయమూర్తులు అందరూ కలసి పరిసర ప్రాంతాలను, స్టోర్ రూంను పరిశీలించారు.ఈకార్యక్రమంలో నందిగామ సీనియర్ సివిల్ జడ్జి నాగలక్ష్మి ప్రసన్న, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అద్దంకి మణిబాబు.వివిధ కోర్టుల సిబ్బంది బి,జీవనజ్యోతి, సిహెచ్ మునియ్య,ఎన్ ప్రసాదరావు,అపరంజమ్మ,సబ్ జైలు పర్యవేక్షణ అధికారి, సిహెచ్ సీతా రామారావు,న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సబ్ జైలులో జిల్లాజడ్జి కి సబ్ జైల్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించినారు.

# నేడు జగ్గయ్యపేట మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం

### చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర




**జగ్గయ్యపేట మేజర్ న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో నేడు కౌన్సిల్ సమావేశం, బడ్జెట్ సమావేశం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట చరిత్రలోనే మున్సిపాలిటీగా ఏర్పడిన 42 సంవత్సరాలు తర్వాత ఒక సమావేశంలో 9 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కౌన్సిల్ సమావేశంలో అజెండాలో పెట్టడం ఇదే మొదటిసారి అని, 80 అంశాలపై రేపు చర్చ జరగబోతుందని, కేవలం కూటమి ప్రభుత్వ సుపరిపాలన వల్లే ఇలా అత్యధిక నిధుల సహాయంతో అభివృద్ధి పనులు జరగబోతున్నాయని మున్సిపల్ చైర్మన్ ధీమా వ్యక్తం చేశారు. కొంతమంది వైఎస్ఆర్సిపి నాయకులు కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి ఏ విధమైన పనులు జరగలేదని, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నట్లు ఇక్కడ ఎవరూ కూడా ప్రజలు తప్పుదారి పట్టే స్థితిలో లేరని, వారికి అన్ని నిజాలు తెలుసునని కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి జగ్గయ్యపేట అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని, అనుకోని పరిస్థితుల్లో వచ్చిన వరదల కారణంగా సుమారు 80 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో మూడు నెలల క్రితం పైపులైన్లు, రోడ్లు పనులు పనులు జరిగాయని, వారు ఆరోపిస్తున్నట్లు కాంట్రాక్టు పనులు అన్నీ కూడా టిడిపిలో వారికే ఇస్తున్నట్లుగా నామినేషన్ పనులు చేపిస్తున్నట్లుగా ఆరోపణలు చేయడం నిజంగా ఆశ్చర్యంగా ఉందని, అప్పటికప్పుడు ప్రజలకు పైప్లైన్ అందుబాటులో తీసుకురావాలని ఉద్దేశంతో ఎవరైతే కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారో వారికి పార్టీతో సంబంధం లేకుండా నామినేషన్ వర్కులు ఇవ్వడం జరిగిందని, పైప్ లైన్లు వేసి ప్రజలకు మంచినీరు అందించాలని సదుద్దేశంతోనే త్వరితగతిన పనులు చేశామని తెలిపారు. అలాగే ఎర్రకాలువ వేపల వాగు ప్రక్షాళన కోసం సంవత్సరానికి కోటి రూపాయల కేటాయిటాయించాలని ఆయన కోరడం మున్సిపాలిటీ పై, మున్సిపల్ నిధులపై వారికున్న అనుభవ రాహిత్యం అర్థమవుతుందని, ప్రతి సంవత్సరం మున్సిపాలిటీకి టాక్స్ ల ద్వారా వచ్చేది నాలుగు కోట్ల రూపాయలు అయితే దానిలో డ్రైనేజ్ వ్యవస్థకే కోటి రూపాయల కేటాయించమనడం ప్రజలను తప్పుదారి పట్టించడమే అని,వారికి వారే ఆత్మ విమర్శ చేసుకోవాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి తన పుట్టినరోజు సందర్భంగా జగ్గయ్యపేట విచ్చేసి అప్పటి ఎమ్మెల్యే సమక్షంలో వేపల వాగు ఎర్రకాలువ ప్రక్షాళనకు ఐదు కోట్ల రూపాయలు వెనువెంటనే, తక్షణమే కేటాయిస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు కాలయాపన చేసి, మేము చెప్పులు అరిగేలా తిరిగిన నిధులు కేటాయించలేదని, వైయస్సార్సీపి నాయకులను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని మిమ్మల్ని ఏ స్థాయిలో ఉంచాలో నిర్ణయించుకున్నాకే ఇప్పుడు ఈ పరిస్థితుల్లో మీరు ఉన్నారని, ఇప్పటికైనా అర్థం చేసుకొని ప్రజలకు మంచి చేసే అవకాశం రావాలంటే, చేసే పని, మాట్లాడే మాట జాగర్త గా మాట్లాడాలని, ఇలా ప్రజలను తప్పు తప్పుదారి పట్టించే ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.





## జక్కంపూడి,షాబాద్ గ్రామాలలో భక్తిశ్రద్ధలతో సత్య సాయి బాబా పల్లకి సేవ

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పుట్టపర్తి శ్రీసత్య సాయి బాబా వారిశత జయంతి ఉత్సవాలలో భాగంగా విజయవాడ రూరల్ మండలం ఆదివారం పూర్వం దత్తత గ్రామాలైన జక్కంపూడి, షాబాద్లలో పుట్టపర్తి సత్యసాయి బాబా స్వామి వారి పల్లకీసేవనామస్మరణ,ఘనంగా భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా,నిర్వహించినారు. విజయవాడ లోని సీతారాంపురం శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 60 మంది సేవాదళ్ సభ్యులు, యువత గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. స్వామివారిని పలువురు భక్తులు, ఇంటివద్ద స్వాగతం పలుకుతూ పలువురు గ్రామస్తులు నీళ్ళు వారపోసి, హారుతులు ఇచ్చారు. కార్యక్రమాల అనంతరం స్వామి వారికి మంగళ హారతి, ప్రసాద వితరణ జరిగింది.స్వామి వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులు అందరి మీదా పరిపూర్ణంగా వుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ ఎన్వీఎల్ నరసింహారావు, ఆధ్యాత్మిక విభాగం ఎ.కె నారాయణ, గ్రామసేవల ఇన్చార్జి టి. జె.ఆర్,గుప్తా,ఆయా గ్రామాల కన్వీనర్లు,సత్యన్నారాయణ,కోటేశ్వరరావులు మహిళలు, యువత, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనసైనికుడు వంశీకృష్ణకు ఘన నివాళులు

### కార్యకర్త మృతదేహానికి ఘన నివాళ్ళు అర్పించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని



**జగ్గయ్యపేట,మార్చి 23, మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రభుత్వ హాస్పిటల్లో శనివారం రోజున అనుమంచిపల్లి గ్రామ జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వత్సవాయి మండలం, లింగాల గ్రామానికి చెందిన జనసైనికుడు ఆదర్ల వంశీ కృష్ణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన జనసైనికుని కుటుంబానికి అండగా ఉంటామని ఆయన అన్నారు. వంశీకృష్ణ జనసేన సభ్యత్వం తీసుకొని ఉంటే ప్రమాద బీమా వెంటనే వచ్చేలా చూస్తానని ఆయన కుటుంబ సభ్యులకి హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**వత్సవాయి :** మండలంలో లింగాల గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి.శనివారం అనుమంచిపల్లి గ్రామ జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వత్సవాయి మండలం, లింగాల గ్రామానికి చెందిన జనసైనికుడు ఆదర్ల వంశీ కృష్ణ భౌతికకాయాన్ని జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ,వత్సవాయి మండల జనసేన అధ్యక్షులు రేగండ్ల వెంకట్రామయ్య (గోవింద్) సందర్శించి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబానికి జనసేన పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం జయప్రద ఫౌండేషన్ వారు గ్రామ పెద్దలతో, జనసేన పార్టీ నాయకుల తో కలిసి వారి కుటుంబానికి రూ.5 వేల చెక్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు రామకోటేశ్వరరావు, పవన్, అనీల్, నాగుల్,శ్యామ్, జానీ నవీన్, రామకృష్ణ పాల్గొన్నారు.



# ఎర్ర కాలువ వేపలవాగు ప్రక్షాళన చేయాలి



## ప్రతి సంవత్సరం కోటి రూపాయలు నిధులతో బురదను, చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలి

### మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్

**జగ్గయ్యపేట,మార్చి 23, మేజర్ న్యూస్ :** పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో ఎర్ర కాలువ, వేప లవాగును మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ తన బృందంతో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు, బురద గుర్రపుడెక్కచెత్తాచెదారం పెరిగిపోయి మురుగునీరు పారుదల లేక దాని పక్కనే ఆనుకొని నివసిస్తున్న ప్రజలకు దుర్వాసన విష జ్వరాలు మలేరియా డెంగ్యూ బోదకాలు వంటి వ్యాధులు వచ్చి ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల నుండి మున్సిపాలిటీలో ఒక రూపాయి కూడా వేపలవాకుకు, ఎర్రకాలువకు నిధులు కేటాయించలేదని అన్నారు. 2025 సంవత్సరానికి గాను బడ్జెట్లో కూడా కేవలం దోమలమందు గుర్రపుడెక్కకు 5 లక్షల రూపాయలు నామమాత్రంగా పెట్టారని అన్నారు. అదే తెలుగుదేశం కాంట్రాక్టర్లకు అయితే నామినేషన్ పద్ధతిన ఇష్టారాజ్యంగా జనరల్ ఫండ్ ను కోట్ల రూపాయలు దారాదత్తం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు పన్నులు భారం వేయడం వారికి కావలసిన పారిశుధ్యపు పరిశుభ్రత కార్యక్రమాలను పక్కన పెట్టడం మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం వలన ఎర్రకాలువ మొత్తం పూర్తిగా బురద తో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుందని అన్నారు. అక్కడి ప్రజలు వారిని అనారోగ్యం నుంచి రక్షించమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత వైఎస్ ఆర్ సీపీ ప్రభుత్వంలో ఎర్ర కాలువ వేపల వాగు ప్రక్షాళనకు ఇరిగేషన్ శాఖ ద్వారా గుర్రపు డెక్క తొలగించడం కాలువలు క్లీన్ చేయించడానికి జెసిబి క్లీనింగ్ లేబర్ వరకు సుమారుగా 55 లక్షల రూపాయలు కేటాయించి గత సంవత్సరం క్లీన్ చేయించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలలు అయినా కూడా ఒక రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఇకనైనా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటారని కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ విషయంలో మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆయన ఏద్దేవా చేసారు. భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారులపై చర్యలు తీసుకోపోతే ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ మాజీ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు లాహోరి బద్దు నాయక్, జగ్గయ్యపేట ట్రేడ్ యూనియన్ నాయకులు గంగోలు వినోద్, జగ్గయ్యపేట ప్రచార కమిటీ అధ్యక్షులు గోగుల వెంకయ్య, పట్టణ వైఎస్ఆర్సీపీ నాయకులు దార్ల ప్రసన్న స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీహెచ్ఎంఈఎల్ అప్మెల్ కార్మికులకు 9% వేతనం పెంపు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీలో ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ అండ్ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఏ పి హెచ్ ఎం ఎల్ కార్మికులకు 9% వేతనం పెంచుతున్నట్లు అప్మెల్ యాజమాన్యం వారు ప్రకటించారు. 31-12-2022 నాటికి వేతన సవరణ ఒప్పందం ముగిసిన తరువాత ఏ పి హెచ్ ఎం ఎల్ సంస్థలో గుర్తింపు యూనియన్ అయిన ఏపీహెచ్ఎంఈఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జి-271.కమిటీ చైర్మన్. మొవ్వా ప్రవీణ్ అధ్యక్షతన పలుమార్లు యాజమాన్యం కమిటీవారితో సంప్రదింపులు జరిపారు. పలుమార్లు చర్చలు జరిపిన పిదప 21-03-2025 న విజయవాడ లోని ఉప కమీషనర్వారి కార్యాలయములో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ అధికారి సమక్షంలో ఏ పి హెచ్ ఎం ఎల్ యాజమాన్యం, కార్మికులు 9% వేతనం పెంపునకు ఒప్పందం కుదుర్చుకుని ఆమోదం వ్యక్తం చేయడముతో వేతన సవరణ ఒప్పందం నకు ఆమోదం లభించినది. ఈ వేతన సవరణ



సందర్భంగా ఏ పి హెచ్ ఎం ఎల్ కార్మికులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ ఎన్ వి కె శ్రీనివాస్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జె. నాగరాజు కార్మికులకు ఉద్యోగులకు అభినందనలు తెలిపి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనీ పేర్కొన్నారు.

# తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని నమ్మి క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడవద్దు



### కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బెట్టింగ్ యాప్స్ మోసపూరితమైనవని, అందులో చిక్కుకొని మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని పేర్కొంటూ జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి ఆదివారం కొన్ని హెచ్చరికలు జారీ చేశారు. క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఐపీఎల్, టి20 క్రికెట్ మ్యాచ్లను ఆసరాగా తీసుకొని, అమాయక ప్రజలను, యువకులను టార్గెట్ గా చేసుకొని ఎక్కువగా డబ్బు సంపాదించవచ్చనే ఆశలు రేకెత్తించే లా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ ఎంతోమంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్న క్రికెట్ బెట్టింగ్ లను కూకటివేళ్లతో పెకలించడానికి కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ అన్నారు. ఇటీవల బెట్టింగ్ యాప్స్ వలన చాలామంది ఈజీ మనీకి అలవాటు పడి పెట్టుబడి పెడుతూ చివరికి అప్పుల ఊబిలో కూరిగిపోతూ ఆర్థికంగా నాశనం నాశనం అవ్వడమే కాక తీవ్ర మానసిక ప్రత్రికలోనే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కనుక ఎవరూ కూడా కష్టపడకుండా వచ్చే నగదుకు ఆశపడి బెట్టింగ్ రాయుళ్ల చేతుల్లో చిక్కుకోవద్దని, మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్పీ తెలిపారు. బెట్టింగ్ యాప్స్ ఎలా మోసం చేస్తాయి?అని విశ్లేషించారు. మొదట మీరు చిన్న మొత్తంలో గెలుస్తారు - ఇది మీలో నమ్మకాన్ని పెంచేందుకు కావచ్చు. తర్వాత భారీగా పెట్టుబడి పెట్టేలా ఆకర్షిస్తాయి. ఓడిపోయాక డబ్బు తిరిగి పొందేందుకు మరింత పెట్టుబడి పెడతారు. అప్పులు తీసుకుని మరింత ఎక్కువ కోల్పోతారు. చివరకు బెట్టింగ్ యాప్ నిర్వాహకులు, లోన్ యాప్ ప్రతినిధులు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులను వేధిస్తారు. తీవ్ర ఒత్తిడిని తట్టుకోలేక కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ మోసపూరిత వ్యవస్థ వెనుక ఏముంది? నకిలీ అకౌంట్లు, నకిలీ యూపీఐ లావాదేవీలు - అసలు నిర్వాహకులు కనిపించరు. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లను ఉపయోగించి ఆకర్షణీయమైన ప్రకటనలు చేస్తారు. ఇతరుల ఖాతాలను ఉపయోగించి డబ్బు మళ్లింపు - ఇది చట్టపరంగా నేరం. చట్ట విరుద్ధమైన మార్గాల్లో నడుస్తున్న యాప్స్, వీటి వెనక పెద్ద ముఠాలే ఉన్నాయని గుర్తించాలి. బెట్టింగ్ యాప్స్‌లో ఎందుకు ఆడకూడదు? ఎవరూ ఉచితంగా డబ్బు ఇవ్వరు - కష్టం చేసుకున్నదే మన సొంతం. బెట్టింగ్‌లో పెట్టిన డబ్బు తిరిగి వచ్చే అవకాశం తక్కువ. ఓడిపోయినవారు తప్పు మళ్లీ చేయకుండా ఉండలేరు - ఇది మందుబాబుల వ్యసనానికి సమానం. ఆర్థికంగా నాశనం చేయడం మాత్రమే కాదు, పరువు పోయేలా వేధింపులు, ఫోన్లు, బెదిరింపులు పెరిగిపోతాయి. చివరకు కుటుంబ సభ్యులను ఒంటరిని చేసి మరణం వైపు నడిపిస్తాయి. ఈ మోసాల బారిన పడకుండా ఉండాలంటే? "ఈజీ మనీ" మాయకు గురి కాకండి - శ్రమించిందే శాశ్వత సంపాదన. అప్పుల కోసం బలవంతంగా లొంగకండి - బ్యాంకులను, చట్టబద్ధమైన మార్గాలను వినియోగించుకోండి. సోషల్ మీడియాలో వచ్చే ప్రమోషన్లను నమ్మొద్దు - అవన్నీ మోసపూరితమైన లింకులు. ప్రభుత్వ అనుమతి లేని బెట్టింగ్ యాప్స్ వాడడం నేరం -ఇది చట్టపరంగా శిక్షార్హం. మన పిల్లలు, యువత బెట్టింగ్ యాప్స్ వైపు మొగ్గుచూపితే వారిని అడ్డుకోవాలి. నిజమైన సంపాదన అనేది మీ శ్రమ, మీ నైపుణ్యం, మీ తెలివితేటలపై ఆధారపడి ఉంటుంది. "ఉచితంగా డబ్బు వస్తుంది" అనే వలలో చిక్కుకోవద్దు! మీ కుటుంబాన్ని, భవిష్యత్తును కాపాడుకోండి. బెట్టింగ్ యాప్స్‌కు వీలైనంత దూరంగా ఉండండి! అమాయకుల అలవాట్లను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడిన, నిర్వహించిన ఎంతటివారినైనా ఉపేక్షించబోమని లేదని, వారిపై ఆంధ్రప్రదేశ్ జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాక కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరం మేరకు సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని, ఊరికే వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉన్నాయని యువత గుర్తు ఎరగాలని, అనవసర ఆర్భాటాలకు పోయి తల్లిదండ్రుల ఆశలను అడియాశలు చేయవద్దని పత్రికాముఖంగా విజ్ఞప్తి చేశారు.

## స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ లక్ష్మణ స్వామికి ఉత్తమ సేవా పురస్కారం



**జగ్గయ్యపేట,మార్చి 23, మేజర్ న్యూస్ :** ఉగాది సందర్భంగా జగ్గయ్యపేట పట్టణ స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ యలవర్తి లక్ష్మణ స్వామి కి 'ఉత్తమ సేవా పథకం' సేవా పురస్కారాన్ని ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఎన్టీఆర్ జిల్లా ప్రజలకు గర్వకారణంగా, జగ్గయ్యపేట టౌన్ డిఎస్పి యూనిట్లో పనిచేస్తున్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్ఐ -1310) యలవర్తి లక్ష్మణ స్వామిని ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'ఉత్తమ సేవా పథకం' అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డు అధికారికంగా ప్రకటించబడింది. ఆయన స్వస్థలం కృష్ణా జిల్లా కలిదిండి గ్రామం. యలవర్తి లక్ష్మణ స్వామి ఈ పురస్కారాన్ని ఉగాది సందర్భంగా స్వీకరించనున్నారు. మంచితనం, కలుపుగోలుతనం, వృత్తిలో అంకితభావంతో ప్రసిద్ధులైన ఆయన, ప్రజలతో పాటు పోలీస్ శాఖలో సహచరులకూ ఆదర్శంగా నిలిచారు. ఆయన విధి పట్ల చూపిన నిబద్ధత, న్యాయపరమైన తపన ఆయనను పోలీస్ వ్యవస్థలో రోల్ మోడల్‌గా నిలబెట్టింది. అనేకమంది అభిమానుల్ని చేసింది. సంచలనాత్మక ఆయేషా మీరా హత్యకేసు ఛేదనలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఈ కేసు ద్వారా ఆయనలోని పరిశోధనాత్మక నైపుణ్యాలు, నిర్భయత రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఈ గౌరవానికి ఎంపిక కావడం పట్ల స్థానికులు, అధికారులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "అతను ప్రజల మనిషి. నిజాయితీగా, వినయంగా పనిచేసే పోలీస్ అధికారి. ఈ గౌరవం అతనికి పూర్తిగా అర్హత కలిగినదే," అని వారు పేర్కొన్నారు. ఉగాది, కొత్త ఆశల సంకేతంగా నిలిచే పండుగ సందర్భంగా - వై లక్ష్మణ స్వామి కి దక్కిన ఈ గౌరవం, నిజమైన ప్రజాసేవకుడికి రాష్ట్రం నుంచి లభించిన ఉత్తమ గుర్తింపుగా నిలిచింది. వై లక్ష్మణ స్వామికి పలువురు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నారు. ఆయన నిబద్ధత, వినయం, సేవా తత్పరత - ప్రతి పోలీస్ ఉద్యోగికి, ప్రతి పౌరుడికి స్ఫూర్తిగా నిలుస్తాయి ప్రజలు చర్చించు కుంటున్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్:** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఆదివారం స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో షేక్ గౌస్ మియా చికెన్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన భగత్ సింగ్ చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి ప్రారంభించారు. అనంతరం మజ్జిక పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో దేశం కొరకు అలుపెరగని పోరాటం చేసి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన మహనీయుడు భగత్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోట కృష్ణ, రావెళ్ల శేషు, దంతాల నరేంద్ర, కే వెంకటేశ్వరరావు, ఎస్ రామనాథం, బాలు, బదే తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట కోర్ట్ ప్రాంగణాను సందర్శించిన కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్:** సాధారణ తనిఖీలలో భాగంగా జగ్గయ్యపేట విచ్చేసిన కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికకి, జగ్గయ్యపేట న్యాయమూర్తి శోభారాణి పరిపాలన పరమైన విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు దస్త్రాల దశలో ఉన్న జగ్గయ్యపేటకు సబ్ కోర్ట్ మంజూరు విషయంను, అదేవిధంగా పెనుగంచిప్రోలు సివిల్ జూరిస్డిక్షన్ విషయమై నివేదికను త్వరతగతిన హైకోర్టు వారికి అందజేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, బదే జోగింద్ర కుమార్, నరసింహారావు, రావూరి ప్రసాద్, శ్రీధర్, అప్పన మాధురి,ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే**

**ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే రాము**

**కార్పొరేషన్ రుణాలు, సోలార్ విద్యుత్ సబ్సిడీను లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోండి**

**పర్యావరణ పరిరక్షణకు వర్తక, వాణిజ్య వ్యాపారులు సహకరించాలి**

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మండల కేంద్ర మైన గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్ర మంలో ఎమ్మెల్యే రాము ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే రాము పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్నారు. పెన్షన్లు,ఇతర ఆర్థికపరమైన సమస్యలను త్వరగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. గత ఐదు సం వత్సరాల వైకాపా పాలనలో ప్రజల సమస్యలు తెలుసుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యే రాము విమర్శించారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు వారి సమస్యలపై స్వేచ్ఛగా మాట్లాడలేకపోయారని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. సమస్యలపై మాట్లాడిన వారిపై దాడులు చేసి, కేసులు పెట్టించిన సంఘట నలు చూశామన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న కార్పొరేషన్ రుణాలు,, సోలార్ పవర్ ఏర్పాటుకు అందిస్తున్న సబ్సిడీను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముందు గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వర్తక, వాణిజ్య వ్యాపారుల సంఘ నాయకులతో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. పర్యావరణ పరిరక్షణ లో వ్యాపారులు భాగ స్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ము ఖ్యంగా వ్యాపారులు పర్యావరణానికి హాని కలిగించే పాలిథిన్ కవర్లను నిషేధించాలని, పేపర్ సంచులు, క్లాత్ సంచులు, భూమిలో కలిసిపోయే అధిక మైక్రాన్ల కవర్లను వినియోగించాలని సమావేశంలో వ్యాపారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సారథి, తహశీల్దార్ లోకరాజు, గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి, మండల టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు, పొట్లూరి రవి, పోలవరపు వెంకట్రావు, వల్లభనేని సుబ్బారావు, జంగం మోహన్ రావు, చాపరాల రాజా, చాపరాల బాలాజీ, వల్లభనేని రంగబాబు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, మురాల నరేష్, రావూరి రవి, నాగూర్, సూరపనేని పరందామయ్య, కొడాలి రామరాజు, ఈడే మోహన్, లింగం చిట్టిబాబు, పళ్లెం నరసింహారావు, కొప్పినేని పిచ్చేశ్వరరావు, కాగిత నరేంద్ర, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, అడుసుమిల్లి శివ రాజేష్, ఆంజనేయులు, పాగోలు అనిల్ కుమార్, షేక్ జానీ, పంచాయతీ సెక్రటరీ నరసింహారావు, విఆర్వో ఎస్. ప్రకాష్, పంచాయతీ రాజ్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, మండల పరిధిలోని కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## శ్రీకొండలమ్మకు భక్తుల పాలపొంగళ్ళు, మొక్కుబడులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 18,000 పైగా భక్తులు దర్శించుకున్నారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రీ అమ్మ వారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్య ములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శన మునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్య ములు, అవాంఛనీయ, సంఘటనలు జరుగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ ఎన్‌వివి సత్యనారాయణ, సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందమా మ ఫోటో స్టూడియో వద్ద వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని మంత్రి కొల్లు రవీంద్ర ప్రారం భించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగ న్నాధరావు (బుల్లయ్య), నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించి బాటసా రులకు చల్లటి మజ్జిగ, మంచినీళ్లను పంపిణీ చేశారు. గత 10 సంవత్సరాలుగా వెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చందమామ బాబు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను మంత్రి రవీంద్ర ఈ సంద ర్భంగా అభినందించా రు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిథులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్ ఆధ్వర్యంలో

## ఇఫ్తార్ విందు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీమ్ బేగ్ మచిలీపట్నం ఇంగ్లీష్ పాలెం గౌసియా మసీదులో ఇఫ్తారు విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మచి లీపట్నం జనసేన ఇన్చార్జి రామకృష్ణ, కొనకళ్ళ బుల్లయ్య ,మాజీ మున్సిపల్ చైర్మన్ బాబు ప్రసాద్, మాదివాడ రాము, ఇలియాస్ పాషా, వసీం బేగ్, పలపాటి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హజరత్ బెంగాలీ షా ఉరుసు మహోత్సవం

**బాబాకు చాదర్ సమర్పించిన ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ దంపతులు**



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు మండలం పెద్ద గుడుమోటు గ్రామంలో హజరత్ బెంగాలీ షా బాబావలి దర్గా ఉరుసు మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం రాత్రి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ – విజయలక్ష్మి దంపతులు ఉరుసు మహోత్సవానికి విచ్చేశారు. వారికి దర్గా కమిటీ పెద్దలు, కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ – విజయలక్ష్మి దంపతులు దర్గాలో హజరత్ బెంగాలీ షా బాబావలి బాబా వారికి చాదర్, గులాబీ పూలు, పూల మాలలు, గంధము సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా ముజావర్లు హజరత్ బెంగాలీ షా బాబావలి బాబాకు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యే దంపతులకు బాబా ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దం పతులను కమిటీ పెద్దలు అబ్దుల్ కలీం, షేక్ యూసుఫ్, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ యూనుస్, మహమ్మద్ అతావుల్లా ఘనంగా సత్కరించి బాబా ప్రసాదం అందించారు. కార్యక్రమంలో లింగారెడ్డి పాలెం గ్రామ ప్రముఖులు యర్రంశెట్టి దామోదర్, కూటమి నాయకులు మహమ్మద్ ఇమ్రాన్, షేక్ బాబావలీ, కోట తదితరులు పాల్గొన్నారు.

## మూల విరాట్‌ను తాకిన సూర్య కిరణాలు





కోడూరు మేజర్ న్యూస్ : కోడూరు శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం ఉదయం 6:47 నిమిషాలకు.. అమ్మవారి ఆ లయ ముఖ మండపం దాటి అమ్మవారి గర్భగుడిలోని మూల విరాట్ కు నేరుగా సూర్యకిరణాలు తాకాయి. ఆలయ ముఖ మండపాన్ని దాటి గర్భగుడిలోని అమ్మవారి మూలవిరాట్ పై సూర్యకిరణాలు తాకడం విశేషం అని ఆలయ అర్చకులు శ్రీను గురు స్వామి తెలిపారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
**ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999